స్థాపితము 1926 అక్టోబర్ నెం. ఎ- 82

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 86 | హైద్రాబాద్ 2-4-1963 మంగళవారము | 4 పేజీలు 7 నయాపైసలు

విద్యా సంస్థలు పరిశ్రమలు కావు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఢిల్లీ విశ్వవిద్యాలయము లాంటి విద్యా సంస్థలను పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్ 2(జె) క్రింద పరిశ్రమలుగా నిర్వచించడానికి వీలులేదని నేడు సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చింది.

ఈతీర్పును చెబుతూ జస్టిస్ వి.వి. గజేంద్రగడ్కర్ విద్యా బోధన వాస్తవ నిర్వచనంలో వృత్తి లేక ధర్మకార్యం లాంటిదనీ, వ్యాపారం కాదనిఅభిప్రాయ పడినారు.

నిర్మించి చేయుటకై ఈ విశ్వవిద్యాలయపు ఇద్దరు బస్సుడ్రైవర్లకు సక్రమ వేతనాన్ని చెల్లించాలని పారిశ్రామిక ట్రిబ్యూనల్ ఇచ్చినతీర్పుపై సుప్రీం కోర్టు నిర్ణయాన్ని ఇచ్చింది.

తక్కువ ఖర్చుతో తెల్లగాజు తయ్యారీ

లండన్, ఏప్రిల్ 1: వివిధ పరిస్థితులలో గాజుతో అనేక రంగులు రావడానికి కారణం ఏమిటనే అంశం గురించి షెఫీల్డు విశ్వవిద్యాలయంలో శ్రీ ప్రభువాల్ పరిశోధనలు చేస్తున్నారు. కలకత్తాలోని సెంట్రల్ గ్లాస్ సిరామిక్ పరిశోధనల కేంద్రం ఉద్యోగి. తక్కువ ఖర్చుతో తెల్లగాజు తయారు చేయడానికి ఉపయోగపడు తవి. వారి పరిశోధన ఫలితాలు-లండన్‌లో సాంకేతిక సహకార వర్తకం ప్రచారం బిటన్‌కువెళ్ళి శ్రీ ప్రభువాల్ ఈ పరిశోధనలు చేస్తున్నారు.

నదీజలాల సమస్యపై మహారాష్ట్ర, మైసూర్ లధోరణి

ఈసమస్యను కేంద్ర తాత్కాలిక నిర్ణయం మరింత క్లిష్టంచేసిందటు

62-63లో రు. 65 కోట్ల రక్షణ సామగ్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

మన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో ఉత్పత్తిగడచిన కొన్ని సంవత్సరాల నుండి పెరుగుతున్నది. 1962-63 సంవత్సరములో ఈ రక్షణసామాగ్రిఉత్పత్తి రు.65 కోట్ల మేరకు ఉండగలదని తలుస్తున్నాముఅని రక్షణఉత్పత్తిమంత్రి శ్రీ కె.రఘురామయ్య నేడు లోకసభలో తెలిపారు.

భక్తదర్శన్, సి-ఆర్-బి- పాపాన్ చేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ రఘురామయ్య 1957-58 నుండి 1961-62లోగా రక్షణ సామాగ్రి ఉత్పత్తి ఫ్యాక్టరీలలో రు.18కోట్ల నుండి రు.41.4కోట్లకు పెరిగిందని తెలిపారు.

ప్రభుత్వము తమధ్య దూరాలోచించిన కార్యక్రమాన్ని అనుసరించి మరో అను ఆర్డినెన్స్‌ఫ్యాక్టరీలు తెరవబడుతవి-ఇవి1966లో ఉత్పత్తిని అందుకోగలవు- ఇవి ఆధునిక ఆయుధాల ఉత్పత్తి చేస్తాయి- ఇప్పుడున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ఇంతవరకు మూడు భాగాలుగేండ్ల పథకాలద్వారా ఆధునికీకరించడము జరిగింది-కొత్త పద్ధతులలో ఉత్పత్తిని పెంచడానికి గరిష్ఠమేరకు ఉత్పత్తిని పెంచడానికి గూడా స్కీములు చేపట్టబడినవి.

రాష్ట్రపతి ఢిల్లీ ప్రయాణం

మద్రాసులో విడ్కోలు

మద్రాసు, ఏప్రిల్ 1

మద్రాసురాష్ట్రంలో రెండురోజుల పర్యటన ఆనంతరం రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ యీ ఉదయం ప్రత్యేక ఐ.ఎ.ఎఫ్. విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఆయన ఉదయమే ప్రత్యేకరైలులో కోయంబుత్తూరునుండి వచ్చారు. గవర్నర్ శ్రీ మేధీ, ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ ఆయన వెంట ఉన్నారు.

విమానాశ్రయంలో గవర్నరు ముఖ్యమంత్రి రాష్ట్రపతికి పూలదండలువేశారు. అధికారులు. అనధికారులు, ప్రముఖులు, విమానాశ్రయంలో విడ్కోలిచ్చారు.

చైనా ఆరోపణలు నిరాకరిస్తూ పత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

చైనా — సిక్కిం సరిహద్దుల వెంబడి చైనా భూభాగంలో భారత దళాలు కేంద్రీకరింపబడుతున్నాయన్న చైనా ఆరోపణను మార్చి 29 వ తేదీ పంపిన పత్రంలో భారత ప్రభుత్వం నిరాకరించింది.

చైనా ఆరోపణలన్నీ పక్షపాతంతో కూడినవనీ, అబద్ధాలనీ, విశాఖారాలనీ యీ పత్రంలో తెలుపబడింది. భారత సరిహద్దులలో చైనా దళాల కేంద్రీకరణకు ఏదో ఒకపాకు చూపించాలనే కాపట్యం తప్ప యీఆరోపణలకు మరే హేతువూ లేదని భారత ప్రభుత్వం జవాబిచ్చిరది।

మార్చి 24వ ఒక పత్రం పంపిస్తూ చైనా ప్రభుత్వం సిక్కిం - చైనా సరిహద్దులలో ఇండియా సేనల్ని విలువుతూ తమ భూభాగాన్ని ఆక్రమిస్తున్నట్లు ఆరోపించింది.

అంతర్జాతీయసరిహద్దుల్ని దాటనే వద్దని భారత సేనలకు గట్టి ఆదేశాలివ్వబడ్డాయని భారత సేనలు ఆ ఆదేశాల మేరకే ప్రవర్తిస్తున్నాయనీ ఇవ్వబడి 18 వ పంపిన పత్రములో పేర్కొన్న అంశాలనే తిరిగి యీ పత్రంలో కూడా పేర్కొనవలసి వచ్చినట్లు భారత ప్రభుత్వం తెలిపింది.

ఆంధ్ర సారస్వతపరిషత్తు పరీక్షా ఫలితాలు

హైద్రాబాదు, ఏప్రిల్ 1

గత ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో జరిగిన పరిషత్తు పరీక్షల ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడినవి:-

ప్రాథమిక పరీక్ష

ప్రథమ శ్రేణిలో ప్రథములు: కాంగ్రేసుల రామలింగము 288 (అనకాపల్లి), ద్వితీయులు: 1ఆర్. జనార్దన్ 125 (పాలకుర్తి), 2 కాంగ్రేసుల వెంకటేశ్వర్లు 287 (అనకాపల్లి), 3 కె. కె. గోపాలకృష్ణ 311 (వలోనూరు), 4 ఎం-ఆర్- శ్యామం 317 (బెంగుళూరు).

ప్రథమ శ్రేణి: 1 2 3 4 5 14 24 25 27 32 95 106 7 18 25 28 29 38 43 46 49 50 52 63 79 80 81 84 86 88 93 95 230 32 41 42 44 67 78 84 85 86 87 88 89 90 91 92 94 95 96 97 98 99 300 2 5 6 7 8 11 12 13 17 18 19 22 23 58 మరియు 65.

ద్వితీయ శ్రేణి: 10 15 16 21 22 23 29 31 33 40 43 45 61 62 65 85 88 90 91 96 99 100 8 16 22 26 30 31 32 39 41 42 47 51 53 55 56 58 61 78 82 85 87 89 90 96 99 202 4 5 6 24 25 26 27 29 31 33 35 37 39 43 46 50 52 58 59 60 61 64 68 69 70 71 76 83 93 301 3 4 14 20 21 31 64 66 67 మరియు 69.

తృతీయ శ్రేణి: 6 8 11 17 18 19 28 30 34 35 36 37 38 38 42 46 47 48 50 51 64 66 67 68 69 73 75 77 82 83 86 87 89 92 94 101 9 10 11 12 14 24 27 35 37 54 57 60 64 71 72 73 77 83 91 97 98 200 1 3 10 11 12 13 14 15 16 17 19 22 28 34 38 47 48 49 51 53 54 55 56 57 62 63 65 66 73 75 309 32 34 38 40 42 47 54 60 61 మరియు 62.

ప్రవేశ పరీక్ష

ప్రథమ శ్రేణిలో ప్రథములు: సి-ఆర్-సుధ 164 బెంగుళూరు, ద్వితీయులు: పి- వసంతలక్ష్మి 163, తృతీయులు: పి- వై - మునిస్వామి 147 హోసూరు.

ప్రథమ శ్రేణి: 5 6 36 37 38 39 40 42 43 44 45 48 64 67 68 75 78 80 96 100 1 4 6 8 11 13 15 16 17 22 33 34 35 36 37 38 39 40 41 44 45 46 47 48 49 50 51 52 53 54 58 59 60 61 63 64 65 87 91 మరియు 95.

ప్రవేశ పరీక్ష

ద్వితీయ శ్రేణి: 4 7 8 9 21 22 24 30 32 33 35 41 49 50 52 54 55 56 59 61 94 95 97 98 102 5 12 18 19 20 21 29 31 55 76 78 82 83 మరియు 89.

తృతీయ శ్రేణి: 10 12 13 16 19 20 34 86 89 91 92 93 99 132 66 68 69 73 85 88 92 97 98 మరియు 99.

విశారద-పూర్వ భాగము

ప్రథమ శ్రేణిలో ఎవరును ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి: 2 4 5 6 7 9 10 12 13 14 15 16 18 19 20 22 26 27 28 48 64 80 89 92 102 7 8 11 43 53 84 232 41 48 95 320 21 మరియు 35.

తృతీయ శ్రేణి. 1 3 8 11 17 21 23 24 25 29 32 33 36 37 38 39 40 41 42 43 44 45 46 47 49 50 51 62 65 66 67 69 70 74 78 79 81 82 83 84 85 86 87 88 90 91 93 94 95 96 97 98 99 100 1 3 4 5 6 9 10 12 13 14 15 17 18 19 20 25 28 30 32 37 38 39 40 44 52 54 55 57 58 59 65 70 71 72 76 78 79 81 82 83 88 92 94 97 200 1 2 4 6 7 8 13 15 19 22 23 24 25 30 31 37 40 42 44 45 47 49 51 52 55 56 61 62 67 69 70 71 74 78 79 80 83 84 86 87 89 90 94 98 99 300 1 4 5 6 8 9 11 13 14 15 16 18 19 23 25 26 27 28 29 30 34 42 43 మరియు 44.

విశారద-ఉత్తర భాగము

ప్రథమ శ్రేణిలో ఎవరును ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి: 14 66 72 82 మరియు 83.

తృతీయ శ్రేణి: 1 2 3 5 8 11 12 13 15 17 18 20 21 22 23 24 26 28 29 32 33 34 35 40 41 44 46 48 49 50 51 61 65 67 70 71 75 77 78 81 84 89 92 99 మరియు 100.

పన్నులవసూళ్లలో రికార్డును సాధించిన సబ్బవరం సమితి బ్లాక్

విశాఖపట్నం ఏప్రిల్ 1

అనకాపల్లి తాలూకాలోని సబ్బవరం సమితి బ్లాకుకు 85 పంచాయతీలు వున్నవి. ఈ పంచాయతీలు తమ ప్రాంతాలందు 1962-63 సంవత్సరానికి రావలసిన అన్నిపన్నులను పూర్తిగా గత నెల 25 కల్లా వసూలు చేశాయి- 1960-61లో కూడ యిదే విధంగా యేయక్కటన్నీ తీరుపోకుండా మూటికి నూరుపాళ్లు పన్నులను వసూలుచేశాయి. 1961-62లో బ్లాక్‌లోని 80 పంచాయతీలుతమకు రావలసిన అన్నిపన్నులను పూర్తిగావసూలు చేసినవి. పన్నుల వసూళ్ళలో యీ బ్లాకులోని పంచాయతీలు రికార్డును సాధించినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీలో పాతసచివాలయపు అసెంబ్లీమందిరం

తొలిసారిగా శ్రీనెహ్రూ సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

భారతప్రధాని శ్రీ నెహ్రూ నిన్న మొట్టమొదటి పర్యాయంగా ఢిల్లీలోని ఒకచారిత్రకశాసనసభా భవనాలయపు అసెంబ్లీమందిరం- సందర్శించారు.

ఈమందిరం ఢిల్లీకి 8మైళ్ల దూరాన ఉంది, ఈమందిరంలోనే పండితమోతీలాల్ భారతస్వాతంత్ర్యసమరకంభారావంచేశారు. అప్పుడాయన అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడుగా ఉండేవారు. ఈ మందిరంలో 1928 నుండి30వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగేవి- కొత్త పార్లమెంటుభవనం 1960లో ఉపయోగానికి వచ్చింది.

గుజరాత్‌లో లభించే ముత్యాలు

తగ్గిపోతున్నందుకు కారణాల పరిశీలన

జామ్‌నగర్, ఏప్రిల్ 1

ఇక్కడ సముద్రములో లభించే ముత్యాల సంఖ్య తగ్గిపోతుండటానికి గల కారణాల మత్స్యపరిశ్రమ పరిశోధక కేంద్రం పరిశీలించగలదు-

ఈజిల్లాలో నిత్యా, నిరోటన్, మోనడా, బారదలవద్ద సముద్రంలో ముత్యాలు లభిస్తాయి. 1951-62లో రు 8వేల విలువగల ముత్యాలే లభించాయి-; ఈసంవత్సరము లభించే ముత్యాల సంఖ్య ఇంకా తగ్గగలదని అంచనా-

మనదేశంలో రెండుచోట్లమాత్రమే ముత్యపు చిప్పలు లభిస్తాయి- అవి మద్రాసులోని టూటికోరన్ గుజరాత్‌లోని జామ్‌నగర్ ప్రాంతాలు. టూటికోరన్‌లో వదేండ్లకొకమారు జామ్‌నగర్‌లో మూడేండ్లకొకమారు ముత్యాలు లభిస్తాయి- గుజరాత్‌లో ఓఖావద్దలభించే ముత్యాలు వైడూర్యవర్ణాలై వాడబడుతవి-ఇట్టిముత్యాలు కుచే ప్రాంతములో గూడా దొరుకుతాయట.

కొత్తరకం అల్యూమినమ్

లండన్, ఏప్రిల్ 1

వాతావరణ మార్పుల కారణముగా పెడిపోని కొత్తరకం అల్యూమినమును బ్రిటనులో ఒకసంస్థ తయారు చేసినది. ప్లాస్టిక్ పెయింట్ పూసిన రేకు ఇది- రేకుగా గాని తిగెనాగాని ఆరురకాలలో దొరుకుతుంది- కాగాలంటే యితర రంగులలో కూడా తయారుచేసి ఇస్తారు- ఇతర రకముల అల్యూమినమ్‌కంటే తక్కువఖర్చుతో దీనిని తయారు చేయవచ్చు-

కాట్మండు - టిబెట్ రహదారి

కాట్మండు, ఏప్రిల్ 1

కాట్మండు, టిబెట్ రహదారి నిర్మాణానికి పరిజ్ఞాపించిన యంత్రసామాగ్రిని నౌకమీద పంపుతున్నట్లు అది కలకత్తా రేవుకు చేరుకోగలదని పెకింగ్ ప్రభుత్వం నేపాల్‌కు తెలిపిందట.

శ్రీశైలం, నాగార్జున సాగర్ రెండవ దశలు పూర్తి అవుతే పొరుగు రాష్ట్రాలకు ఒక చుక్క గూడా నీరు లభించదటు

బొంబాయి, ఏప్రిల్ 1

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదముపై కేంద్ర ప్రభుత్వముచేసిన తాత్కాలిక నిర్ణయంవల్ల ఆసలుకే క్లిష్టముగాఉన్న ఈ సమస్య మరింత క్లిష్టరూపాన్ని దాల్చిందని మహారాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ శంకర్ రావు చ్యవన్ నేడు మహారాష్ట్ర శాసన సభలో తెలిపారు.

గుల్జారీ కమిషన్ నదీలోయ ప్రాజెక్టులపై చేసిన ప్రాథమిక నిర్వచనాలు జాగ్రత్తగా పరిశీలించకుండా త్వరపడి ఎట్టి చర్యను తీసుకొనడం పరిశోధనా కమిషన్ స్వల్పకాలములోచేసిన పరిశంసనీయమైన కృషిని మూలకు పెట్టడాన్ని మహారాష్ట్ర పర్యటకత్వము వ్యతిరేకించగలదని శ్రీ శంకర్ రావు చ్యవన్ అన్నారు.

అనిర్దిష్టమైన విధంగా కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖమంత్రి ఈ నదీజలాల వివాదముపై ఉమధ్య లోక సభలో చేసిన ప్రకటనలో పెక్కు అంశాలు తేవనెత్తారని ఈ అంశాలపై రాష్ట్ర పర్యటకత్వం కేంద్ర ప్రభుత్వం నుండి వివరణం కోరనున్నదని చ్యవన్ మాచించారు.

మార్చి 29 వ తేదీన లోకసభలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం చేసిన ప్రకటనపై మహారాష్ట్ర శాసనసభ మూడురోజుల చర్చను జరిపింది. ఈ చర్చకు సమాధానమిస్తూ మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి చ్యవన్ కేంద్రంనుండి స్పష్టీకరణలు లభించే వరకు మహారాష్ట్ర ప్రభుత్వము తన వైఖరిని తెల్లడించలేదని తెలిపారు- గోదావరినదీజలాల మహారాష్ట్ర ప్రభుత్వము పర్యటకత్వగా మల్చించకుండా కేంద్రం నిషేధించడములో కొంకణ ప్రజలకు కల్పించవలసిన సౌకర్యాలు ప్రయోజనాలు దెబ్బ తింటున్నాయన్నారు- ఈజలాల పర్యటకత్వపై మల్చించడంవల్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదన మాత్రమే కాక కొల్హాపూర్ జిల్లాకు నీటిసాగుసౌకర్యం లభించగలదన్నారు వీరు-

గోదావరి నదీజలాల కృష్ణానదీ పరివాహక ప్రాంతము పై పు మల్చించేందుకు గుల్జారీ కమిషన్ కోరినటుల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరి ప్రాథమికరిపోర్టు అందించే వరకు శ్రీశైలం ప్రాజెక్టుకు కేంద్రము అనుమతి ఇవ్వకుండా ఉండవలసి ఉండెనని పోవంపాడు ప్రాజెక్టుకు అనుమతిఇవ్వడంతోపాటు గోదావరి ఉపనది అయిన పైన్ గంగా నది నీరును 25 నుండి 80 టి.ఎం.సి. మాత్రమే వాడుకోవాలని నిబంధన చేస్తే బాగుండేదని ఈ విధంగా సంగమేశ్వర్ శాఖల ద్వారా కృష్ణానదినీరును పెన్నార్ లోయకు మళ్ళించవచ్చునని తేలుంటా మ్రజానుకు బాగోందుకు నీరు లభించేదని చ్యవన్ అన్నారు-

1978 తర్వాత మూడు రాష్ట్రాలకు కృష్ణాగోదావరినదులనుండి తగు నీరును లభించవేయవచ్చున్న కేంద్ర ఇరిగేషన్ మంత్రి ప్రకటనను శంకర్ రావు చ్యవన్ ఖాతెలి చేశారు- శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టులు రెండవదశ పూర్తిచేయబడి గోదావరి జలాల కృష్ణానది లోయ వైపు మళ్ళిస్తే మిగతా రాష్ట్రాలకు ఒక్కచుక్కగూడా నీరు లభించలేదన్నారు వీరు- నదీజలాల తాత్కాలిక తీటాయింపువల్ల కొయినా ప్రాజెక్టు మొదటి మూడు దశలకు ఎట్టి అవరోధము ఉండలేదన్నారు-

సెమీ ట్రైయిలర్ డబుల్ డెక్ బస్సు ప్రారంభోత్సవం

మామూలు డబుల్ డెక్‌లకన్న ఖరీదు తక్కువ: 80 మంది ప్రయాణీకులకు ఇతోధిక సౌకర్యం

హైద్రాబాద్, ఏప్రిల్ 1

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ యీనెల తొలి సెమీ ట్రైయిలర్ డబుల్ డెక్ బస్సును నగరరూట్లలో ప్రవేశపెట్టింది. తొలి టికెట్టునుకొని కార్మికమంత్రి శ్రీవి.వి. గురుమూర్తి ఈ మాదన డబుల్ డెక్ బస్సును ముషీరాబాద్‌లోని ఆర్.టి.సి కార్యాలయాలవద్ద ప్రారంభోత్సవం జరిపారు.

ఇటీవలగా ఆర్-టి-సి- ప్రవేశపెట్టిన మొదట ఇంజన్ డబుల్ డెక్ బస్సు ఖరీదుకన్న యీ సెమీట్రైయిలర్ బస్సు ఖరీదు దాదాపు 14 శాతం తక్కువ- మామూలు డబుల్ డెక్ బస్సులకన్న 9 అడుగులు పొడవు ఎక్కువయినప్పటికీ ఎంత చిన్న మలుపునైనా సులభముగా తిరిగే ట్రైయిలర్ వల్లనూ ఎత్తులో ఒక అడుగు తక్కువ కావడంవల్లనూ నగరరూట్లలో దీని ప్రయోజనం రద్దీ వేళల్లో బాగా గ్రహింపవచ్చు. ఇందులో దిగువ డెక్‌లో 30 మంది పైడెక్‌లో 50 మంది- మొత్తము 80 మంది ప్రయాణము చేయవచ్చు.

మంత్రి శ్రీ వి-వి- గురుమూర్తి ఈ కొత్త బస్సును ప్రారంభోత్సవంచేస్తూ ఆర్-టి-సి- ఆర్థికముగా కొంత కొన్నవముగాచేస్తున్న సంస్థ అయినప్పటికీ మెకానికల్ విభాగము సంతృప్తికరముగా పనిచేయడములేదని దాన్ని అభివృద్ధి పరచవలసిన అవసరాలు పూర్తి కోరాలనీ హెచ్చరించారు- కార్మికుల విముఖత్వాన్ని గమనించి దాన్ని దూరం చేయవలసి ఆర్-టి-సి- ప్రత్యేక దూరాలంటూ ఆయన ఆర్-టి-సి- అధికారులు ఎన్నడూ తమ కలలపరిధిలో తమకు తెలిసిందని వారు దిగువకు వెళ్ళి అక్కడి ఉద్యోగులకుగల ఇబ్బందులను దిగువల్లో మెకానికల్ నిపుణులు అవసరాలనూ గమనించి స్పేర్ భాగాలు సత్వరమే వచ్చేలా చేయవలసి తగు జాగ్రత్తలో ప్రయాణికులు పే మనుంచే విమర్శలనుండి దూరమై పాపుర్యం పెరగడానికి అవకాశముందన్నారు- పనిచేసేవారికి ప్రోత్సాహం, పనిచేయకుండా వసూలించేవారిపై చర్యలుతీసుకోడం అవసరమని ఆర్-టి-సి- అభివృద్ధికి ప్రభుత్వము అన్ని విధాలా సహకరిస్తుందని శ్రీ గురుమూర్తి పేర్కొన్నారు.

ఆర్-టి-సి-అధ్యక్షులు శ్రీ ఆర్-డి. కటారీ స్వాగతోపన్యాసమిస్తూ రద్దీవేళల్లో ప్రజలకు సౌకర్యముగా ఆర్-టి-సి- ప్రవేశపెడుతున్న కొత్త బస్సువివరాలు తెలిపారు- అధికసంఖ్యలో బస్సులు ప్రవేశపెట్టినా రద్దీ వేళలు పోగానే ఆ బస్సులన్నీ శూన్యభాగా నిలిచిపోతుంటాయి కాబట్టి బస్సులసంఖ్య పెంచడంకన్న ఎక్కువ మందిని చేరవేయగల తక్కువ బస్సులన్ని ప్రవేశపెట్టడం మంచిదనీ అధికారమామూలు డబుల్ డెక్కర్ బస్సుకన్న యీ కొత్తబస్సుఖరీదు తక్కువ అని శ్రీ కటారీ చెప్పారు-

మొత్తము ఈ బస్సు భారతదేశంలో లభించే వరికరాలతోనే తయారైంది- ట్రాక్టర్ చేసిన తమ లేలాండ్ కాదు. కాదిని అల్యూమినియంతెచ్చినవారు సిద్ధపరిచారు- మొత్తము రైట్లు విస్తరించాలంటే దిగువ డెక్ కండక్టరు ఆధీనములో ఉంటుంది- 200 హార్స్‌పవర్ పెయిట్ల ఇంజిన్ కలిగిన కాదాపు కూడా యీ బస్సులో ప్రత్యేక స్థలము ఉంచబడింది-

(మా విలేఖరి)

గమనిక

నేడు శ్రీరామ నవమి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదని పాఠకులు గమనించ ప్రార్థన.

ఇట్లు
గో, వ. మే.

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం పాపుభూతివిచూపినదటు

బెంగుళూరు, ఏప్రిల్ 1

కృష్ణా గోదావరి నదీజలాలపై కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ మంత్రి ఈ మధ్య పార్లమెంటులో చేసిన ప్రకటనపై మైసూర్ శాసనసభలో రెండు రోజుల చర్చను మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్- నిజలింగప్ప ప్రారంభిస్తూ కేంద్రము మైసూర్ ప్రభుత్వము లేదనిపిన అంశాల గ్రహించి దానిని ఆమోదించిన మైసూర్ రాష్ట్రము కోరినంత నీరును ఇవ్వలేదన్నారు. మైసూర్ ప్రభుత్వము కేంద్రప్రభుత్వ తాత్కాలిక నిర్ణయానికి సంతృప్తి చెందటములేదనిగూడా తెలిపారు నీరు.

అన్ని రాష్ట్రాల అవసరాలు గ్రహించి తగు విధముగా నదీజలాల పంచడానికి కేంద్ర ఇరిగేషన్‌మంత్రి ప్రయత్నించిన మైసూరు రాష్ట్రంలో కాటకానికి గురి అయ్యే ప్రాంతాల నీరు పూర్తిగా తమ దృష్టికి తీసుకోలేదని నిజలింగప్ప అన్నారు. శ్రీనిజలింగప్ప మైసూర్ కళ్ళా ఆంధ్రప్రదేశుపై కొంత సానుభూతితో వ్యవహరించిందని అభిప్రాయపడినారు.

శాసనమండలి సమావేశం వాయిదా

హైద్రాబాద్, ఏప్రిల్ 1

నేడు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి కాలనిర్ణయం లేకుండా వాయిదాపడింది. అంతకు పూర్వం రెండు చిన్న సవరణ బిల్లులు ఆమోదింప బడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ వహకారబిల్లును ప్రవేశపెడుతూ ఆర్థికమంత్రి శ్రీ బత్తినేనాదరెడ్డి ప్రస్తుతంరైతులకు క్యాంపులు ఇస్తున్న ఋణాలపై వడ్డీరేటు తగ్గించడానికి వివిధచర్యలను గురించి రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలిపారు. ఇందుకోసం వక్ఫ్ ఆస్తుల్ని, డిపాజిట్లను, బాటా మూలధనాన్ని పెంచాల్సి ఉంటుందనికూడా ఆయన ప్రస్తావించారు. స్వల్పవ్యవధి ఋణాలు కొండడంలో రైతులకు అలస్యం జరుగకుండా చూసేందుకు పద్ధతులను సవరిస్తూన్న సమగ్రసహకారబిల్లు ప్రస్తుతం ప్రాంతీయసంఘం పరిశీలనలో ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ అటవీచట్టాల సవరణ బిల్లుపందనపు కర్ణాటకాంగతవంశీయుడి నిరోధానికి ఉద్దేశించబడి అధికశిక్షల్ని ప్రతిపాదించిందన్న బి సాయిమురళి శ్రీ బలరామిరెడ్డి యీబిల్లును ప్రవేశపెట్టి మద్రాసు రాష్ట్రంలోని చట్టం ప్రకారమే యీ బిల్లు తయారుచేయబడిందనీ ఏ మైనా కష్టనష్టాలుంటే యిప్పుడు తయారు చేయబడుతున్న సమగ్ర అటవీ వ్యవహారాల బిల్లులో సవరించుకోవడగలవనీ అన్నారు

ఈరెండు బిల్లుల్ని శాసనమండలి ఆమోదించింది.

మంచి సువాసనకి, రుచికి
లంసా చాకొలెట్ టీని
లాసా స్పెషల్ టీని
ఎల్లప్పుడు ఉపయోగించండి
అన్ని షాపులలోను దొరుకును
నీలగిరి టీ ఎంపోరియం
మొజంజాహి మార్కెట్, హైద్రాబాద్.

వివాహాలకు ఇతర అన్ని శుభకార్యాలకు
అందమైన సిల్కు మరియు కాటన్ చీరెలు
తుంగ సత్తయ్య
క్లాత్ మర్చెంట్
న్యూ తాజ్ మహల్ హోటల్‌కు ఎదురుగా
కోఠి వీధి, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్-1.
మా వద్ద బనారసు బెంగ్లూరు కంచి, ఆర్ని, గద్వాల కాశ్మీర్ సిల్కు చీరెలు 8 నుండి 9 గజాలవి వివిధరకములలో బాగ్యమైనవి అభిస్తాయి.
ధర రు. 50 నుండి రు. 500 వరకు ఉంటుంది.
ఇంకా టిన్ని రాయాన్, షిఫాన్ వస్త్రాలు బాగ్యమైన ధోవతులు అభిస్తాయి.

ఒరిస్సాలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

1963-68 సంవత్సరంలో ఒరిస్సాలో బాహుదా ప్రాజెక్టు తొలిదశ, బలిమేల హైడ్రో ఎలెక్ట్రిక్ పథకంఅన్న నీటి పారుదల, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు అమలు జరపబడుతున్నాయి. ఈ బలిమేల హెచ్.ఇ.పథకం శాలూరు ప్రాజెక్టు నిర్వహిస్తే ప్రాజెక్టు అధికారులనుంచి యింకా అందలేదు. అయితే తులోగా ఆ పథకం విషయంలో అరంభపు కార్యకలాపాలు నిర్వహించబడుతున్నాయి. చమర్థ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ ప్రాజెక్టులన్నలాభాలు సమకూడగలవు. కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖలో స్టేటు మంత్రి శ్రీ ఎ. వి. అలగేసన్ శ్రీ ఉలాఅడిగినప్రశ్నకు లిఖితపూర్వకంగా లోక్‌సభలో సమాధానం చెపుతూ ఈ విషయాలను తెలిపారు.

ఆ రాష్ట్రంలో అమలుపరచబడుతున్న పరివిటి పారుదల, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల పేర్లనుగూడా శ్రీ అలగేసన్ వివరించారు, ఆ ప్రాజెక్టులు యివి: హీరాకుడ్ మొదటదశ, రెండవ దశ: బెల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు, పలంది ఇరిగేషన్ ప్రాజెక్టు; పాలియా ఇరిగేషన్ ప్రాజెక్టు; పల్మీ ఇరిగేషన్ ప్రాజెక్టు; బుధిబుధియాని ఇరిగేషన్ ప్రాజెక్టు; గొడబోడో ఇరిగేషన్ ప్రాజెక్టు; ధవాబాయ్ ఇరిగేషన్ ప్రాజెక్టు; దర్జాంగ్ ఇరిగేషన్ ప్రాజెక్టు; కాబ్రో విద్యుదుత్పాదన కేంద్ర పథకం. ——

సమితి సర్వప్రతినిధిసభ ప్రత్యేక సమావేశం

భారత ప్రతినిధి వర్గానికి

శ్రీ బి. ఎన్. చక్రవర్తి

నాయకత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఐక్యరాజ్య సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి, ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ ప్రత్యేక సమావేశానికి భారత ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరిస్తారు- ఈ ప్రత్యేకసమావేశం మే14 మంది పాల్గొంటం కాబట్టి ఉంది.

లోకసభలో శ్రీ కామత్ ప్రశ్నకు జవాబిస్తూ విదేశాంగశాఖ డిప్యూటి మంత్రి శ్రీ దినేశ్ సింగ్ మిగిలిన ప్రతినిధివర్గ సభ్యులపేర్లను న్యూయార్క్‌లోని శాశ్వత ప్రతినిధి కార్యాలయం అధికారులే జాబితా తయారు చేయవలసివున్నారు. ——

కేంద్ర మంత్రి శ్రీ సేన్‌కు

మాతృ వియోగం

కలకత్తా, ఏప్రిల్ 1

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్‌తల్లి శ్రీమతి సుమమోసేన్ నిన్న సాయంత్రం యిక్కడ చనిపోయారు. ఆమె వయస్సు 85, ఆమెకు 7గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నేడు అంత్యక్రియలు జరిగాయి.

నేడు ఉ॥ 11-0 గం॥
మరియు ఏప్రిల్ 3,4 తేదీలు
సా॥ 2-30 గంటలకు
ప్రత్యేక ఆటలు
కనకదుర్గ
పూజా మహిమ
(తెలుగు)
కా॥ కృష్ణకుమారి, శాంతారావు, ముక్కామల, రాజబాబు
కమల్
(చాదర్‌ఘాట్)

20 వ వారం
ఈగల్ ఫిల్మ్స్
ప్రొఫెసర్
(ఈస్టుమన్ కలర్)

రాయల్ - హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
—మహేశ్వరి విడుదల

శోభకృత్ సం॥ చైత్ర శు॥ నవమి రా 6-38 పునర్వసు ప 2-4 రా వ 10-35 మొ॥ 12-1 వరకు

శ్రీ రామ నవమి

(శాలివాహన శకము: 12-1-1885)

2-4-1963 మంగళవారము

శోభకృత్ సం॥ చైత్ర శు॥ దశమి రా 9-18 పుష్యమి ప 3-11 తె వ 4-52 నుంచి

(శాలివాహన శకము: 12-1-1885)

3-4-1963 బుధవారము

"ఉ య వృ ద్ధు లం జం ద్రుం డు నబ్ధియు లోను గం బొం దు చుండం దె లి యం డు బంధు ఉ య ము నకు వగచు నజ్ఞుం డయ మహితా దీనినెఱుంగు టుమలతం దెచ్చున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

2 ఏప్రిల్ 1963

మంగళ వారము

సమాన పంపిణీ సిద్ధాంతం

—(o)—

కృష్ణా - గోదావరీ నదీజలాల తాత్కాలిక కేటాయింపు నిర్ణయాలపై రాష్ట్ర శాసనసభలో జరిగినచర్చ ఫలితాంశంచాలాహుందాగాను తెనుగు ప్రజల బాధ్యతాయుత అసంతృప్తిని ప్రకటించేదిగాను ఉన్నది. ఆంధ్రప్రదేశ్ యావద్దేశానికి ధాన్యాగారమని ఒకవంక మన రైతులపై అధికోత్పత్తి బాధ్యతలను మోపుతూనేమరొక వంక మనసేద్యయోగ్య భూములకు అవసరమైన నదీ జలాలను కేటాయించకుండా తీసుకున్న నిర్ణయాల వెనుకగల రాజకీయాలపట్ల తెలుగు ప్రజల అసంతృప్తి, అసమ్మతి శాసనసభలో వెల్లడించబడినవి. దేశంలో అశాంతర పరిస్థితి ఏర్పడి ఉన్న యీతరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలమధ్య కీచులాట శ్రేయస్కరంకాదనీ మైసూరు, మహారాష్ట్రప్రభుత్వాలవలె బాధ్యతారహిత ఆందోళనాత్మక వైఖరిని మనం అవలంబించడం పరిణతి కాదనీ గ్రహించి శ్రీ శైలం, పోచంపాడు ప్రాజెక్టులకు కేంద్ర అంగీకారం లభించినందుకై శ్రీ శైలమన ఆళయంకొంత సాధించబడినందుకు కేంద్ర నిర్ణయాన్ని ఆమోదించడంద్వారా తెలుగు ప్రజలు బాధ్యతాయుత ప్రవర్తనను పొరుగు రాష్ట్రాలకు నేర్పివ వారవుతున్నారు. కాగా అసమ్మతిపూర్వకంగానే కేంద్రం నిర్ణయాన్ని ఆమోదించి మనకు నదీజలాల పంపిణీవిషయంలో జరిగిన అన్యాయాన్ని తొలగింపజేసుకోడానికి ప్రయత్నించడమే కర్తవ్యం. రాష్ట్ర ప్రభుత్వం యీవైఖరినే అవలంబించడం అభినందనీయం కూడా.

ఇప్పటి పంపిణీ ప్రకారం రాష్ట్రంలోని ప్రాజెక్టుల్ని వేటినీ అవసక్కరలేదు. ఇదిసంతోషించదగినవిషయం. ఈ పంపిణీపై సంతృప్తి వహించవలసినది ఒకే ఒక్క అంశమునకు- అది ఆంధ్రప్రదేశ్ ప్రజలు భయపడినట్లు శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు ఎగవామం పెట్టబడలేదు. కాని వాటిసైజు తగ్గించారు. పోచంపాడు ప్రాజెక్టును మీడియం ప్రాజెక్టుగా తయారు చేశారు. దీన్నిమనం ప్రతిఘటించకతప్పదు. శ్రీశైలంప్రాజెక్టు ద్వారా పూర్తి ప్రయోజనాల్ని మనం సాధించుకోడానికి పూనుకొనకనూతప్పదు. మరో పదిహేను సంవత్సరాల వరకూ రాష్ట్రం తననిర్మాణాలను కొనసాగించుకొన్న తర్వాత పునరాలోచనకు రాగల నదీజలాల పంపిణీ సమస్య ఆనాటికి ఏరాష్ట్రానికి ఎంతశక్తి సామర్థ్యాలుండి ఏపొలాలు ఎంత ఆహారధాన్యాన్ని పండించగలవో, ఏరైతు లెంతలక్ష్యశుద్ధిగలవారో తెలియకపోదు. తుంగభద్రకింది భూములను సేద్యానికి తెచ్చివాటిలోఅధికోత్పత్తి సాధిస్తున్న రైతాంగం ఎవరో తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాలకు పోయి గమనించినవారికి తెలియకపోదు. సమాన పంపిణీసిద్ధాంతం మంచిదే, అంతర్నిహితమైన శక్తిలేకపోయినా యీసిద్ధాంతాన్ని పేర్కొని ఉన్న సహజ సంపత్తిని వృధాచేసుకొనే రాజకీయాలను అవగాహన చేసుకోడం కష్టం.

పోనీ సిద్ధాంతరీత్యా ఆలోచించినా సమానపంపిణీ సిద్ధాంతం పరిశ్రమలపట్ల అనుసరింపబడుతున్నదా? ఈ అభిప్రాయాన్నే మన ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు కూడా శాసనమండలిలో వెల్లడించిఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు పరిశ్రమలు లేవండి, కొన్ని పరిశ్రమల్ని కేటాయించండి అని అడిగితే అప్పుడే సమానపంపిణీ సిద్ధాంతం కేంద్రానికి గుర్తుకు రాకపోవచ్చు. అప్పుడు పారిశ్రామిక నైపుణ్యం, ముడిపదార్థాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యం మున్నగువన్నీ సమస్యలుగా ఎదురవుతాయి. శక్తియుంతేవుంది లేకపోతేలేదు సమానపంపిణీ సిద్ధాంతం ప్రయోగించి ఆంధ్ర ప్రదేశ్‌కుగూడా కోరిన పరిశ్రమలు ఇప్పిద్దామనే వైఖరి ఎందుకు ఉండదో తెలియదు. నదీజలాల విషయంలోవైతే ఆంధ్ర ప్రదేశ్ భూములు సారవంతాలైనా, ఇక్కడి రైతులు మట్టినుండి బంగారం తీయగలిగే వారైనా వారి శక్తి సామర్థ్యాలు అవసరాలు ఒడ్డుకుపెట్టి సమాన పంపిణీ సిద్ధాంతాన్ని అమలుపరచి లేనిపోని ఊహల్లోని ప్రాజెక్టుల్నికూడాలెక్కకు తీసుకొని పొరుగు రాష్ట్రాలకు నదీజలాల్ని ఎక్కువ కేటాయించవచ్చును. ఈ తిరకాసు తెలియకనే తెలుగువారు బాధపడుతున్నారు. అంతే కాని మైసూరు, మహారాష్ట్రాలు ఏవో బాగువడి పోతాయన్న అక్కసు ఆంధ్రులకు లేదు. మాశక్తిసామర్థ్యాలను వినియోగించుకొని దేశానికి అన్నం పెడతాం, మాకు మరిన్ని నదీజలాలిప్పించుమని కోరిన మన మీద మనకోర్కెలమీద పొరుగు రాష్ట్రాలకున్న అభిప్రాయాన్ని ఎవరో శంకించ నవసరంలేకుండానే కేంద్రనిర్ణయం స్పష్టపరచినట్లయింది. ఇంతమాత్రాన జరిగే ప్రమాదంలేదు; మన నదీజలాలు కోరినన్ని లభించకపోయినా మన ప్రాణాధార ప్రాజెక్టుల్ని సాధించుకోగల స్థితి ఏర్పడింది. ఇందుకే సంతృప్తి.

ఈ నదీజలాల వ్యవహారంలో వెల్లడియైన కేంద్ర సద్భావాన్ని గుర్తించి తెలుగువారు ఒకేఒక విజ్ఞప్తి చేస్తారు. నదీజలాలపంపిణీపట్ల అనుసరించిన సమానపంపిణీ సిద్ధాంతాన్ని పరిశ్రమల పంపిణీపట్లకూడా అనుసరించి ఆంధ్ర ప్రదేశ్‌లో ఆ సౌకర్యాలు లేవు, యీసంపత్తి లేదు అనే సాకులుమానివేసి కోరిన పరిశ్రమల్ని కేటాయించి ఆంధ్ర ప్రదేశ్ వెన్నుదట్టి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడకుండా చూడడం ఇప్పుడు కేంద్రం ప్రధాన బాధ్యతగా తయారవుతుంది. ఈ బాధ్యతను కేంద్రం నిర్వహించి తీరుతుందనే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలుఆశిస్తున్నారు.

నదీజలాల పంపిణీలో జరిగిన అన్యాయానికి అసంతృప్తి ఉన్నప్పటికీ నదీజలాల విషయంలో అనుసరణీయమైన సమానపంపిణీ సిద్ధాంతం పరిశ్రమలపట్లకూడా అనుసరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగాకూడా ప్రగతి పొందాలని కోరుకోడం తప్పు కాదుకదా!

చైనా దురాక్రమణ ప్రతిఘటనకు సైనికబలం విస్తరణ

ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో అధికోత్పత్తి; రక్షణ పరిశోధనలు తీవ్రతరం; నౌకాదళం పూర్తిగా భారతీయులవశం

రక్షణ శాఖ వార్షిక నివేదిక విశేషాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 1

భారత దేశ ఉత్తర సరిహద్దులలోని తూర్పు పశ్చిమరంగాలలో చైనా దురాక్రమణ దృష్ట్యా సైన్యం యొక్క శక్తి మరింత పెంపొందించబడుతున్నదనీ, ఆయుధాలు, పరికరాల విషయంలో, ప్రస్తుతం వున్న కొరత దేశీయ ఉత్పత్తుల పెంపుదల రీత్యా తీర్చ బడుతున్నదనీ, విదేశాలనుంచి దిగుమతులవల్లా మిత్రదేశాల సహాయంవల్ల కూడా ఆ కొరత కొంతవరకూ నివారించబడుతున్నదనీ, కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ 1962-63 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడించబడింది.

ఆ నివేదికలో యింకా యిలా వుంది; వేగం, అడ్డు రంగాలలో మన సైనికులు ఆ స్థితి పాత్రమైన శౌర్యపరాక్రమాలను ప్రదర్శించి సైనిక సంఖ్యాబలం హెచ్చుగావుంది. ముందు దెబ్బతీయడంలోను అవకాశాలు కలిగిన చైనా సైనికులపై దాడుచేయడంలోను దెబ్బతీశారు. మన సైనికులు వీరోచిత కృత్యాలు. సాహసకార్యాలు మన సైనికవైమానిక దళాల సంప్రదాయానుగుణముగా వున్నాయి. చరిత్రలో అనిదిక్కులాంటి నిల్చిపోతాయి. మన సైన్యం యొక్క నైతిక శక్తి, పౌరుష్యం అత్యున్నత స్థాయిలో వున్నాయి.

సైనికబలం అభివృద్ధి

సైనికబలాన్ని అభివృద్ధిచేయడానికి సమీక్షా సంవత్సరంలో అనేక చర్యలు తీసుకున్నారు. అత్యవసర కమిషన్ల మంజూరు, రిక్రూటింగు సంస్థల విస్తరణ, జూనియర్ కమిషన్ ఉద్యోగులను పరిమితినిమించి వుంచడం, జమ్మూ-కాశ్మీరు సైన్యంలోని రెండు దళాలను రిగులర్ సైన్యంలో భాగంగా మార్పుచేయడం అందులో కొన్ని. పెరుగుతూన్న రక్షణావసరాల దృష్ట్యా శిక్షణ పెడ్యూళ్ళు సవరించబడ్డాయి. అత్యవసర కమిషన్ల మంజూరైన అధికారులకు శిక్షణ యివ్వడానికి ముస్సూరీలో ఒకటి, పూనాలో ఒకటి శిక్షణ పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. డెహరాడూన్‌లోని భారత సైనిక పరిషత్తు విస్తరింప చేయబడింది. 22 వారాల గడువుగల కొత్తకోర్సు ప్రవేశపెట్టబడింది 1950 సైనిక చట్టం వర్తించే సైనికోద్యోగులందరూ వారెక్కడ పనిచేస్తున్నా వారు యాక్టివు సర్వీసులో వున్నట్లే లెక్కపెడుతుంటారు. సైనిక దళాల అధ్యక్షం క్రింద పనిచేసే అస్సాం రైఫిల్స్ దళంవారికి కూడా యిది వర్తింపచేయబడుతుంది. 1962లో మచూరు 13-95 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన 120 పెద్ద సైనిక ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయి. మరో 17 ప్రాజెక్టులు అమలులో వున్నాయి-

ఆయుధాలను, ఆయుధ పరికరాలను ఆధునిక పద్ధతులలో తయారు చేయడానికి చర్యలు తీసుకోబడ్డాయి. ఎలక్ట్రికలు మెకానికలు ఇంజనీరింగు వర్క్‌షాపులలో యిందు నిమిత్తం రెండు షిఫ్టులు ప్రవేశపెట్టబడుతున్నాయి-

ప్రాంతీయ సైన్యం లోక సహాయక సేన

ప్రాంతీయ సైనిక యూనిట్లలో సిబ్బంది హోదాకు శిక్షణ ప్రమాణాలు సమీక్షా సంవత్సరంలో పెంపొందాయి- లోక్ సహాయక సేన విషయంలో 95 శిక్షణ శిబిరాలు, నిర్వహించబడ్డాయి- ఆ శిబిరాలలో 48-519 మందికి శిక్షణ యిచ్చారు- అవసరమైనప్పుడు ఎక్కడైనా సరే పనిచేయడానికి సభ్యులు హామీ యిచ్చారు.

పౌరులకు సైనిక శిక్షణ యివ్వడానికి జాతీయ వలంటీరు రైఫిల్ దళం అన్న పేరుతో ఒక దళాన్ని తృతీయ రక్షణ శ్రేణికింద నెలకొల్పే విషయం పరిశీలనలో వుంది, ఈ దళములో ఏటా రెండు లక్షల మంది వలంటీర్లు చేర్తారని ఆశించబడుతున్నది-

నౌకా, వైమానిక దళాలు

ఈ సంవత్సరంలో ఒక భారతీయ అధికారు నౌకాయాన శాఖ అధిపతి అయ్యారు- ఇంతకు ముందు వరకు ఈ పదవిలో బ్రిటిష్ నౌకాదళానికి చెందిన ఒక అధికారు ఉంటూ వచ్చారు. ఇప్పుడు మన నౌకాదళంలో అంతా భారతీయులే ఉన్నారు. గోవాలోని డబోలిమ్ విమానాశ్రయం నిర్వహణ పరిపాలన నౌకాదళం అధీనంలోకి వచ్చాయి-

నౌకా పరిశోధన రంగంలోకూడా ఉత్తమకృషి జరిగింది. వీటిలో మునిగి ఉండే నౌకలోని భాగాల ఉపరితలం తుప్పుపట్టడం, కానిపోవడం మూలముగా పెడిపోకుండా రక్షణ కల్పించగల రంగు కనిపెట్టడానికి పరిశోధన జరిగింది. ఫిషోలిక్ రెసిన్ పిరిచెప్పు 2333 ఇందుకు ఉపయోగపడుతుందని కనుగొన్నారు. ఇటువంటి రంగులు తయారు చెయ్యడానికి బొంబాయిలోని నౌకా రసాయన, లోహశాస్త్ర ప్రయోగ శాలలో ప్రయోగాత్మక ప్రాతిపదికపై ఒక కర్మాగారం త్వరలోనే నెలకొల్పబడుతుంది.

బొంబాయిలోని నౌకల రేవు (మొదటిదశ) విస్తరణ కార్యక్రమం చురుగ్గా కొనసాగుతోంది. ఈ సంవత్సరంలో వైమానికదళం కూడా క్రమముగా అభివృద్ధి సాధించింది. శిక్షణ పొందిన సిబ్బంది కొరత తీర్చడానికి గాను వివిధశిక్షణ కోర్సులు కాలపరిమితిని తగ్గించడం, ప్రస్తుతం ఉన్న శిక్షణ సౌకర్యాలను విస్తరింప చెయ్యడం, కొత్తశిక్షణ కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం, విమాన చోదకుల శిక్షణను అధికం చెయ్యడం జరిగింది.

రక్షణ సామగ్రుల ఉత్పత్తి

అత్యవసరపరిస్థితి మూలముగా పెరిగిన అవసరాలను తీర్చడానికిగాను రక్షణ సామగ్రుల ఉత్పత్తి సంస్థ కార్యక్రమాలలో మార్పులుచేశారు. ఇప్పుడు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు రాత్రింబవళ్లు విరామం లేకుండా పని చేస్తున్నాయి. వీటిలో ఆధునిక పద్ధతులలో రక్షణ సామగ్రులను తయారు చెయ్యడం, శీఘ్రముగా కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం, కొత్త కేంద్రాలు నెలకొల్పడానికి ప్రణాళికను చేపట్టడము జరిగింది. సివిల్ రంగము యొక్క పారిశ్రామిక ఉత్పత్తి శక్తి రక్షణసామగ్రుల ఉత్పత్తికై వినియోగించబడింది. ప్రస్తుతము ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తిని పెంపొందింపచేసేందుకుగాను ఈ సంవత్సరములో దాదాపు రూ. 7 కోట్లు ఖర్చు కాగల అనేక ప్రాజెక్టులు మరిన్ని రయిబాయి. గత నాల్గు సంవత్సరాలలో రూ. 58 కోట్ల ఖర్చు కాగల ప్రాజెక్టులు మంజూరయినాయి. ఈ ప్రాజెక్టులలో పని మరుగ్గా సాగుతోంది. 1962-1963లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో ఉత్పత్తిలువ అంతకు ముందు సంవత్సరపు ఉత్పత్తి విలువను మించగలదని భావింప బడుతోంది- 1961-62లో రూ. 40 కోట్లు విలువ చేసే ఉత్పత్తి సాధించాలన్నది లక్ష్యం కాగా రూ-41.45 కోట్లు విలువచేసే ఉత్పత్తి సాధించబడింది. వివిధ రక్షణ సామగ్రులు, పరికరాలు తయారీలో సహాయ సహకారాల నిమిత్తము ఈ సంవత్సరములో 8 విదేశీ ప్రభుత్వాలు సన్నిహితులతో ఒప్పందాలు కుదుర్చుకోవడము జరిగింది-

హిందూస్తాన్ విమాన నిర్మాణ సంస్థ లో ఎఫ్-24 మార్కు 1 విమానాల తయారీ ప్రారంభించడానికి కృషిచేస్తున్నారు- జెట్ ట్రైనర్ విమానం పరిమాణ తయారీకై కృషి జరుగుతోంది-1962సంవత్సరం 30వ తేదీ వరకు 48 పుష్పక విమానాలు తయారయ్యాయి. ఈఫ్యాక్టరీలో "క్షిపక్" అనే బాల్గుసీట్లుఉండే తేలిక రకము విమానము తయారు చేశారు- దీని నమూనాకూడా అక్కడే రూపొందించబడింది-ఆర్చియన్-701 జెట్ ఇంజను తయారీ విషయములో చెప్పుకోతగిన అభివృద్ధి సాధించబడింది- కాన్పూరులోని విమానాలతయారీ కేంద్రములో తయారైన ఆవ్రో-748 విమానాలకు డార్టుఇంజను తయారీ కార్యక్రమము కూడా హిందూస్తాన్ విమాన నిర్మాణ కేంద్రములోనిర్వహించారు-ఇక్కడ హెలికాప్టర్ విమానాలు మట్టి తవ్వి పొయ్యడానికి ఉపయోగించే భారీ యంత్రాలు తయారు చెయ్యడానికి కూడా తలపెట్టబడింది-

భారత ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీలోకూడా చెప్పుకోదగిన అభివృద్ధి సాధించారు-ఇక్కడ ఉత్పత్తి పరిమాణము పెరగడమే కాకుండా కొత్తరకం పరికరాలు తయారవుతున్నాయి-1963 డిసెంబరు 31వ తేదీ వాటికి రూ.18.88 కోట్లు విలువచేసే సామగ్రులు ఉత్పత్తి అయ్యాయి- ఇందుమూలముగా మనకు రూ. 9 కోట్లకు పైచిలుకుగా విదేశీ మారక ద్రవ్యము ఆదాఅయింది- ఈఫ్యాక్టరీలో 1962 సెప్టెంబరులో ట్రాన్సిస్టర్ల తయారీ ప్రారంభమైంది-

నౌకా నిర్మాణం

కలకత్తాలోని గార్డెన్ రీచ్ వర్క్షాపులలోఈసంవత్సరంలో రూ.19.15 అక్షలు విలువచేసే నౌకలు నిర్మించబడినాయి- వాణిజ్యానికి ఉపయోగించే నౌకలను నిర్మించడానికిగాను పశ్చిమం ఈ నౌకా నిర్మాణ కేంద్రములోగల సౌకర్యాలను విస్తరింప చేయడానికి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి-

అదేవిధంగా బొంబాయిలోని మజగావ్ డాకులో సౌకర్యాలను విస్తరించి మెరుగుపరచడానికి రూ 3.50 కోట్ల ఖర్చుతో ఒకపథకం మంజూరయ్యింది. ఈకేంద్రంలో ఇప్పుడు నౌకాదళం కోసం రెండు మందుగుండు త్రవ్వకం నౌకలు, రెండు చిన్న పడవలు, మహారాష్ట్రకొరకు ఒక త్రవ్వకం నౌక, అండమాన్ పరిపాలనాధికార వర్గానికి గాను ఒక ప్రయాణికుల నౌక నిర్మిస్తున్నారు.

జాతీయ సైనిక విద్యార్థిదళం

కరీర పొస్టమాస్టరు జనరల్ ఎన్. సి. సి. (జాతీయ సైనిక విద్యార్థిదళం) రైఫిల్సులో చేరటానికి తగివున్న కళాశాలల విద్యార్థులు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు దానిలో ప్రవేశించటానికి అవకాశం కల్పిస్తూ ఆ ఎన్. సి. సి. రైఫిల్సు కేడెట్లపై (సైనిక విద్యార్థులు) వసూళ్ళను మరికొలుగు లక్షలు పెంచాలని నిశ్చయించబడింది- ఈ సంవత్సరంలో సైనికవిద్యార్థి దళంలోని కేడెట్లసంఖ్య కాగా పెరిగింది.

1963 జనవరి 1 నాటికి సైనిక విద్యార్థిదళంలో సీనియర్ విభాగము, రైఫిల్సు, జూనియర్ విభాగము, సహాయ సైనిక విద్యార్థిదళం అన్నింటిలోనుకలిపి మొత్తం 31,291 మంది ఉపాధ్యాయులు. 22,47 893 మంది కేడెట్లు వున్నారు. శిక్షణాశిబిరాలు, సంఘసేవా శిబిరాలు, వాయుకళ్యాణశాలలో ఉన్నత శిక్షణయిచ్చే శిబిరాలు, అఖిల భారత వేసంగి శిబిరాలు అన్నింటిలోను అధికారులు, కేడెట్లుపాల్గొన్నారు. హిమాలయాపర్వతారోహణ సంస్థలో యేర్పాటుచేయబడే పర్వతారోహణ తరగతులలో ఈ జాతీయ విద్యార్థి సైనికదళం పాల్గొంటుచే వున్నది.

పరిశోధన, అభివృద్ధిసంస్థ

రక్షణ పరిశోధన, అభివృద్ధిమండలి ఒకటి, ముఖ్యమైన ఈ రంగంలో అభివృద్ధిని సాధించటానికిగాను, ఈ సంవత్సరం యేర్పాటు చేయబడింది. మంత్రిత్వ శాఖకుండే పరిపాలనా అధికారాలు ఈ మండలికి వున్నాయి. రక్షణ అవసరాలకు సంబంధించిన వైజ్ఞానిక పరిశోధనా నిర్వహణకు, దాన్ని సమన్వయ పరిచేందుకు ఈ మండలి బాధ్యత వహిస్తుంది.

